# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 22, మార్చి 2026 | పేజీలు:4




# ఇందిరమ్మ లబ్ధిదారులకు నెరవేరిన సొంతింటి కల

- దంపతులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 21:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరుతోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన దీపిక ఉపేందర్, 21 వ వార్డు మేఘ్య తండాకు చెందిన చిట్టెమ్మ దన్‌సింగ్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్రాలు అం దించి అభినందించారు. కార్యక్రమంలో మునిసిప ల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు సౌమ్య రాఘవేంద్ర యాదవ్, ధనలక్ష్మి, కిచ్చా రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాంసం విక్రయ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలి

## వ్యాధి సోకిన గొర్రెల మాసం విక్రయించొద్దు

### మాంసం విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన పశు వైద్యాధికారి నాగరాజు

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 21:**

కల్వకుర్తి పట్టణంలోని పలు మాంసం చికెన్ విక్రయ కేంద్రాలను శనివారం కల్వకుర్తి పశు వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేశారు. పట్టణ పశు విక్రయాల నిబంధనలు, ప్రజారోగ్యంపై ప్రభావం అంశాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొర్రెలు మేకల మాంసం విక్రయదారులు స్లాటర్ హౌస్‌లోనే గొర్రెలు మేకలను స్లాటరింగ్ చేయించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ స్లాటరింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మాంసం విక్రయదారులు మాంసం విక్రయించే కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యాధి సోకిన గొర్రెల మాంసం విక్రయించరాదన్నారు. అనంతరం పాస్ట్ ఫుడ్, సెంటర్లను హోటల్స్ ను, తనిఖీ చేశారు. జింజర్ హౌస్ ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉన్న చికెన్ మటన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీజ్‌లలో మట్టన్ చికెన్‌లను నిల్వ చేయకూడన్నారు. అట్టి పదార్థాలను నిలువ ఉంచినచో చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఆయన వెంట పశు వైద్య శాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



- సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 21:**

రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. రంజాన్ పండుగ పుర స్కరించుకొని గోపాల్పేట రోడ్డులో గల ఈద్గా మైదానం వద్దకు చేరుకొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో నిష్టగా ముస్లిం సోదరులు మాసం మొత్తం ప్రార్థనలు చేసుకుని రంజాన్ పండుగ రోజున ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మతాలకతీతంగా ఈ పండగలో పాల్గొని మిగతా 2లో..





# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలుపుకోవడం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్ కుమార్, శంకర్ ప్రసాద్, కిచ్చారెడ్డి, బ్రహ్మచారి, సాయి చరణ్ రెడ్డి, వాకిటి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## భార్య మరణాన్ని తట్టుకోలేక..

# ఎస్సై ఆత్మహత్య

దంపతుల బలవన్మరణం.. కరీంనగర్‌లో విషాదం

అనాథలుగా మిగిలిన వారి ఇద్దరు కుమారులు

ఇల్లందకుంట/కరీంనగర్, మార్చి 21: ఆయనో పోలీసు.. విధి నిర్వహణలో భాగంగా ఆయన ఎన్నో నేరాలు, ఘోరాలను చూసి ఉంటారు. అయితేనేం.. తన జీవితంలో సగమైన భార్య ఆత్మహత్య చేసుకోవడాన్ని మాత్రం తట్టుకోలేకపోయారు. భార్య లేని లోకంలో ఉండలేక.. ఆమె తనని వదిలి వెళ్లి రోజులు గడవకముందే ఆత్మహత్య చేసుకొని తాను ఈ లోకాన్ని వీడారు. ఐదు రోజుల క్రితం భార్యను కోల్పోయిన కరీంనగర్ టూటౌన్ ఎస్సై దేశ్ చంద్రశేఖర్ (37) శనివారం బలవన్మరణానికి పాల్పడ్డారు. రోజుల వ్యవధిలో ఎస్సై దంపతులు ఆత్మహత్య చేసుకోగా.. వారి కుమారులిద్దరూ ఇప్పుడు అనాథలుగా మిగిలారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సీతంపేటకు చెందిన తెడ్ల దివ్య(32), భూపాలపల్లికి చెందిన దేశ్ చంద్రశేఖర్‌కు 2016లో వివాహమైంది. వీరికి అశ్వత్థామ(10), అభిమన్యు (6) అనే కుమారులు ఉన్నారు. కరీంనగర్ టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న చంద్రశేఖర్.. కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో తన భార్యాపిల్లలతో కలిసి నివాసముంటున్నారు. అయితే, ఈ నెల 17న చంద్రశేఖర్ డ్యూటీకి, పిల్లలు పాఠశాలకు వెళ్లిన తర్వాత.. దివ్య కడుపునొప్పి తాళలేక గన్నేరుపప్పు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో 18వ తేదీన దివ్య అంత్యక్రియలకు ఆమె స్వగ్రామం సీతంపేటలో కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అయితే, దివ్య మరణం విషయంలో చంద్రశేఖర్ పాత్రపై అనుమానం వ్యక్తం చేసిన ఆ గ్రామ ప్రజలు.. అంత్యక్రియల్లో పాల్గొనకుండా చంద్రశేఖర్‌ను అడ్డుకున్నారు.





## సిర్సనగండ్ల రామచంద్రుని సేవలో మంత్రి జూపల్లి

# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

కల్వకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 21:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన సిర్సనగండ్ల క్షేత్రం శనివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మంత్రి జూపల్లి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ నెల 26 నుంచి జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల గోడపత్రికను (పోస్టర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న వివిధ మౌలిక సదుపాయాల కల్పన పనులకు మంత్రి భూమిపూజ చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తున్నామని, సిర్సనగండ్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 21:





ముస్లిం మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు శుక్రవారం కనిపించిన నెలవంకతో శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా లు ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజు కోసం వచ్చిన భక్తులతో కిట కిట లడాయి. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ వేడుకలకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, జిల్లెల్ల రాములు, శ్రీకాంత్ రెడ్డి, రాం పర్వతాలు, చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, దున్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మా శ్రమ ఫలితమే..

## నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ

- సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్న సీఎం
- మొఖం పెట్టుకొని వస్తున్నారు: హరీశ్

సిద్దిపేట, (నేటి ఫోకస్ న్యూస్–మార్చి 21:



తమ శ్రమ ఫలితంగానే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ సిద్ధమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. ''మాదేమో శ్రమ ఫలితమైతే మీదేమో శిలాఫలకాల వంతా?'' అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆదివారం ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో శనివారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను రద్దు చేశారని, రుణమాఫీ, రైతుభరోసాలో లోపాలున్నాయని వివరిస్తూ.. ఆయన బహిరంగ లేఖను విడుదల చేశారు. తన లేఖకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరంగా ఆరోపించిన సీఎం.. ఆ కాళేశ్వరం ఫలితంగానే ఇక్కడ పామాయిల్ పంట, ఫ్యాక్టరీ వచ్చాయనే విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. కాళేశ్వరం కాలువ ద్వారానే ఈ ఫ్యాక్టరీ సమీపంలో 20కోట్ల లీటర్లతో స్టోరేజీ రిజర్వాయర్ తవ్వించామని గుర్తు చేశారు. ఈ నీళ్లతోనే ఫ్యాక్టరీ నిర్వహణ జరుగుతుందని చెప్పారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సునీల్ గౌడ్ మూడోసారి విజయం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 21:

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్–2026 ఎన్నికల్లో ప్రస్తుత వైస్ చైర్మన్ కుంచ సునీల్‌గౌడ్ మూడోసారి ఘనవిజయం సాధించారు. హాట్రిక్ సాధించిన సునీల్ గౌడ్‌కు హైకోర్టు సీనియర్ న్యాయవాదులు, హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అభినందించారు. మొదటిసారి 2011లో ఆయన బార్ కౌన్సిల్ మెంబర్‌గా గెలిచారు. ఆయన సేవలను గుర్తిస్తూ 2018లో రెండోసారి వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. తాజా ఎన్నికల్లోనూ మరోసారి విజయం సాధించారు.

# డొల్ల బడ్జెట్.. గోల్ మాల్ గోవిందం

**-ఆరు గ్యారంటీలు.. 11 డిక్లరేషన్లు మోసమే.**

**-3 లక్షల కోట్ల అప్పుచేసి మూడు పథకాలు కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం.**

**- నిరంజన్ రెడ్డి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టింది డొల్ల బడ్జెట్.. గోల్ మాల్ గోవిందం అన్న చందంగా ఉందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 27 నెలల్లో మూడు లక్షల కోట్ల పైచిలుకు అప్పులు చేసి మూడు పథకాలను కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు.. 11 డిక్లరేషన్లు కూడా మోసమేనని దుయ్యబట్టారు. భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ తాను ఏనాడు చూడలేదని విమర్శించారు. ఎన్నికల డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా నిలుపుకోకుండా మహిళలను వృద్ధులను దివ్యాంగులను విద్యార్ధులను రైతులను కార్మికులను ఉపాధి కూలీలను హరిజన గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కారని తూర్పారబట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, నాయకులు పరంజ్యోతి బాలరాజు వనం రాములు, కర్రే స్వామి ధర్మానాయక్ దేవర్ల నరసింహ నాగన్న యాదవ్ నారాయణ నాయక్ జోహేబ్ హుస్సేన్ మహేశ్వర్ రెడ్డి చిట్యాల రాము వడ్డే రమేష్ మంద రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మపల్లిలో రేపు ఏకాదశ దినకర్మ

పెద్దమండడి నేటి ఫోకస్ న్యూస్
పెద్దమండడి మండలంలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాసరెడ్డి ఏకాదశ దినకర్మను సోమవారం నాడు అమ్మపల్లిలోని వారి స్వగృహంలో జరపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో చేరి ఆకస్మిక మరణం చెందిన శ్రీనివాసరెడ్డి జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకునేందుకు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించేందుకు ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని ఆయన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు కోరారు.

# ఎస్సారెస్పీ కాలువలో కోళ్ల కళేబరాలు

**కలుషితమవుతున్న నీరు, వ్యాధుల భయం**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 21



ఎస్సారెస్పీ కాలువలో చనిపోయిన కోళ్ల కళేబరాలు పడేయడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. కాలువ నీరు కలుషితమవడంతో ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామ పరిధిలో గల ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో గుర్తు తెలియని వ్యక్తులు చనిపోయిన బ్రాయిలర్ కోళ్లను సంచుల్లో కట్టి వదిలిన ఘటన కలకలం రేపుతోంది. ఎండల తీవ్రత కారణంగా ఆ కళేబరాలు కుళ్ళిపోవడంతో కాలువ నీరు కలుషితమై పరిసర ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోంది.
ఈ కాలువ నీటిని సాగు పశువుల అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై వెంటనే స్పందించి కాలువలోని వ్యర్థాలను తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# నేడు అంగరంగ వైభవంగా శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం

**హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహణ**

**ప్రపంచ రికార్డు సృష్టించనున్న ఘట్టం**

**స్వచ్ఛందంగా తరలి వస్తున్న ఆర్యవైశ్యులు**

**విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చ్ 21
హైదరాబాద్ ఎల్ బీ స్టేడియం మరో అద్భుత చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది అని నేడు 22న ఆదివారం ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ట్రస్టు సౌజన్యంతో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. దాదాపు 30 వేల మంది వైశ్యులు ప్రముఖ కవి చింతల శ్రీనివాస్ రచించిన 102 చరణాలతో కూడిన వాసవీ పారాయణాన్ని సామూహికంగా ఆలపించనున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇన్ని వేల మంది ఒకే స్వరంతో పారాయణం చేయడం ప్రపంచరికార్డు కానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఘనతను రికార్డు చేయడానికి గిన్నిస్ ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక , సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆర్యవైశ్యులందరినీ ఒక్కతాటిపైకి తేవడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త వెల్లడించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని ఆమె కోరారు. శనివారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త నేతృత్వంలో జరగనున్న ఈ ధార్మిక, సామాజిక కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి, ఉప



ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ముఖ్య అతిథులుగాహాజరవుతున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇందులో పాల్గొంటున్నారు. ఏఐసీసీ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీఎంపీటీజీవెంకటేశ్,ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి టీజీ భరత్ గౌరవఅతిథులుగాపాల్గొంటున్నారు. అధికారులు జయేశ్ రంజన్, సి.హెచ్.ప్రియాంక, వేముల శ్రీనివాస్, ఆర్ వీ కర్ణన్ లు ప్రత్యేక అతిథులుగా హాజరవుతున్నారు. 16 మంది పీఠాధిపతులు ఈ కార్యక్రమంలోభక్తులనుద్దేశించి మాట్లాడనున్నారు. అనేక సంఘాల భాగస్వామ్యం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్), ఫెడరేషన్ ఆవోపాస్ ఆఫ్ ఇండియా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ లాంటి అనేక వైశ్య సంఘాలు, సేవా సంస్థలు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీలు శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవంలోపాలుపంచుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటకల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ఈ మహోత్సవానికి స్వచ్ఛందంగా వస్తున్నారని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ట్రస్టు గౌరవాధ్యక్షులు బెల్ది శ్రీధర్ తెలిపారు. ఈమహోత్సవానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. అయితే హాజరు కాదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వేలాది మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెల్లడించారు. వారి కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. గాయని కల్పన ప్రత్యక్షంగా వాసవీ పారాయణాన్నిఆలపించనున్నారని రంజని సిస్టర్స్ భజన్ జామింగ్ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలనుఈవేదికపైప్రదర్శించనున్నారన్నారు.

# సాహిత్యంతో సామాజిక చైతన్యం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 21




ఆరోగ్యకరమైన, సద్విమర్శతో కూడిన సాహిత్యంతో సమాజంలో వేళ్ళూనుకుపోయిన రకరకాల రుగ్మతలను రూపుమాపవచ్చని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నో రకాల సమస్యలకు పరిష్కారం చూపవచ్చని, సమాజాన్ని చైతన్య పరచడానికి సాహిత్యం ఎంతో దోహదం చేస్తుందని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.

శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ పాటలు, పద్యాలు, కవితలు, వ్యాసాలు, తదితర రచనలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని, అందుచేత సమాజంలోని వివిధ వర్గాలను, వారి మనోభావాలను, వారి స్పందనలను దృష్టిలో పెట్టుకొని, రచయితలు, కవులు, సాహిత్యకారులు రచనలు చేయాలని, తమ సాహిత్యం ద్వారా సమాజం పెడదోవ పట్టకుండా చూడాలని సాహిత్యకారులకు దొనికెన సూచించారు.

పిల్లలను, స్త్రీలను దృష్టిలో పెట్టుకొని అశ్లీలత, డబుల్ మీనింగ్, బూతులు, సంబంధిత చెడు పదాలను, శబ్దాలను మాటలను, వాఖ్యాలను ఉపయోగించకుండా రచయితలు జాగ్రత్తలు తీసుకోవాలని దొనికెన సూచించారు. చరిత్రలో సాహిత్యంతో ప్రభావితమై ఎన్నో పోరాటాలు విజయవంతం అయ్యాయని, తమ హక్కులను సాధించుకోవడం కోసం ఉద్యమకారులు సాహిత్యాన్ని ఆశ్రయించిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. సంగీతం, సాహిత్యం వలన కొన్ని రకాల వ్యాధులను కూడా నయం చేయవచ్చని కొన్ని అధ్యయనాల ద్వారా తేలిందని ఆయన అన్నారు.



# రాములోరి పెళ్లికి రండి

## -ఆర్ సి జ్యువెలర్స్ అధినేత రమేష్ చంద్రకు ఆహ్వానం
## -ఆలయ ధర్మకర్త నందిమల్ల చంద్రమౌళి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు తిరుమల కాలనీలో గల శ్రీ శివరామ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 27న నిర్వహించే రాములోరి పెళ్లి (శ్రీరామనవమి) వేడుకలకు హాజరు కావాలని ప్రముఖ వ్యాపారవేత్త ఆర్సి జ్యువెలర్స్ అధినేత కలకొండ రమేష్ చంద్ర కు ఆలయ కమిటీ తరపున ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ఆలయ ధర్మకర్త నందిమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి పరిధిలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు రమేష్ చంద్ర ప్రతి ఏటా ముత్యాల తలంబ్రాలు అందించడం ఆనవాయితీగా వస్తుందని అలాంటి గొప్ప ఆధ్యాత్మికవేత్తకు శ్రీరామచంద్రుల ఆశీస్సులు తప్పక ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో కనకం మహేష్, గోకం బాలరాజు, బోలెమోని రమేష్, గోకం రాముడు, ఫోటోగ్రాఫర్ ఆంజనేయులు, గోకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని నివాసంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 21



సదాశివపేట పట్టణంలోని ఫయాజ్ నగర్ లో నివసిస్తునటువంటి మహమ్మద్ షకీల్ తన చిన్ననాటి మిత్రుని నివాసంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించే ఈ పవిత్ర పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.
ఇట్టి కార్యక్రమంలో మిత్రులు బామిని రవి, బగిలి విష్ణు, నర్సింలు గోల్డ్, మొయిజ్, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, గంట శ్రీనివాస్, మనోజ్, సోమ శంకర్ మరియు స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పులిమామిడి రాజును ఆత్మీయంగా స్వాగతించారు. మిత్రుని కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వాతావరణంలో స్నేహపూర్వకంగా సమయం గడిపారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 21



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లే ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ , వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్ 16 వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ సంయుక్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలుపుతూ గత ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని వెంకటాపురం రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ఈద్గాలో 9-30 సమయంలో ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర నమాజ్ కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు 8 గంటల ప్రాంతంలో ఈద్గాకు చేరుకొని కమిటీ ఏర్పాటు చేసిన సమయానికి నమాజును చేయడం జరిగిందని తెలుపుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఒక నెల ఉపవాసాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఐదు పూటలు మసీదులో నమాజులను చదవడం జరిగిందని తదనంతరం ఈద్-ఉల్-ఫిదర్ పండుగ నమాజును ఎంతో నిష్టతో ప్రార్ధనను చేసుకోవడం జరిగిందని, నమాజ్ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ప్రశాంత వాతావరణంలో ప్రార్ధనలు చేసుకోవడానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు,మున్సిపల్ శాఖ కమిషనర్ శ్యాంసుందర్,స్థానిక పోలీస్ సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమినుల్ ఇస్లాం, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ ఇజాస్, మహమ్మద్ అబ్దుల్ గని, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ జలీల్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జలీల్, మహమ్మద్ నదీమ్ పాషా, మహమ్మద్ యూసుఫ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ రషీద్ వీరితోపాటు వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 108 వ శివయోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదినోత్సవ వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 21



108 వ శివ యోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు జరుగుతాయని జన్మదినోత్సవ వేడుకలు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయోగి శివచార్య భక్తులు రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేయడం జరుగుతుందన్నారు.

# రంజాన్ సందర్భంగా పులిమామిడి రాజుకు ఘన సన్మానం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 21



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును సత్తార్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలో సత్తార్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవలో పులిమామిడి రాజు చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం శాంతి, సౌహార్దానికి ప్రతీక అని పేర్కొన్నారు. తనకు అందించిన ఈ గౌరవానికి సత్తార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో అంకితభావంతో కొనసాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్, సాకీనా భీ , అబ్దుల్ రజాక్, అజీజ్, జహంగీర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, అఖిల్, మనోజ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 21



సదాశివపేట మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయకులు రవి,శివకుమార్ ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నరసింహులు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, జిల్లా ట్రైనర్ శ్రీదేవి, ప్రియాంక , గ్రామ సీఏ అందాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.